www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శనివారం 10, ఆగస్ట్ 2024 — పేజీలు: 04



# యూత్ కాంగ్రెస్‌కు అగ్రనాయకుల బలమెంత?

- ముగ్గురు నాయకుల తరపున ఒక్కొక్కరు బరిలోకి..
- విజేత ఎవరనే దానిపై నెలకొన్న ఉత్కంఠ
- నేటి నుంచి జరగనున్న ఆన్‌లైన్ ఓటింగ్

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ సారధిపై కాంగ్రెస్‌లో ఆసక్తి నెలకొంది. చిన్నారెడ్డి, మేఘారెడ్డి, శివసేనా రెడ్డిల వంటి అగ్ర నాయకులు ఒక్కొక్కరు తమకు సన్నిహితంగా ఉండేవారికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిని చేసేందుకు తమ ప్రమేయం లేదనే విధంగా వెనక ఉండి బరిలోకి దింపారు. దీంతో ఏ నాయకుడు బలపరిచిన వ్యక్తి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడిగా ఎంపిక అవుతాడో, ఏ అగ్ర నాయకుడి బలమెంత అనేది కాంగ్రెస్‌లో కాక రేపుతోంది. నేటి నుంచి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు, అసెంబ్లీ అధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శికి ఇలా నాలుగు ఓట్లతో పాటు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శికి ఆన్ లైన్‌లో సెప్టెంబర్ 10వరకు ఎన్నికలు జరగనున్నాయి. ఆన్‌లైన్ ఓటింగ్‌లో మిగతా 2లో..

## చదువొక్కటే భవిష్యత్తుకు మార్గనిర్దేశం

### గిరిజనులు, చెంచులు అభివృద్ధి పథంలో వెళ్లాలంటే విద్యే అన్నింటికీ ప్రధాన మూలం..

- జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్
- ఆదివాసి చెంచుల వైపు ప్రజా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది
- ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ
- మన్ననూర్ ఐటిడిఏ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆదివాసి దినోత్సవ సంబరాలు
- జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ఆదివాసి గిరి పుత్రులు
- ఆదివాసి డప్పులు.. నృత్యాలతో భారీ ర్యాలీ
- హాజరైన ఎమ్మెల్యే, కలెక్టర్, ఐటీడీఏ పీవో



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్ ఆగస్టు 9:

ఆదివాసీల అభ్యున్నతికి నిరంతరంగా కృషి చేస్తున్నామని, గిరిజనుల అభివృద్ధికి ఒక్క చదువుతోనే మిగతా 2లో..

# గిరిజనాభివృద్ధికి కాంగ్రెస్ సహకారం

### ప్రపంచ ఆదివాసీ దినోత్సవంలో రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క





➤ వివరాలు 05లో..





# చదువొక్కటే భవిష్యత్తుకు మార్గ నిర్దేశం

(మొదటి పేజీ తరువాయి..)

అభివృద్ధి సాధ్యమని నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మన్ననూరు ఐటీడీఏ చెంచు గిరిజన భవనంలో శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మన్ననూర్ గ్రామంలోని అంబేద్కర్ చౌరస్తా లో ముందుగా జిల్లా కలెక్టర్ తో పాటు ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి, చెంచు పెద్దలు, మహిళలు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం అక్కడి నుండి భారీగా చెంచు నృత్యాలతో డప్పులు వాయిస్తూ ర్యాలీగా గిరిజన భవన్ కు వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ లు హాజరయ్యారు. గిరిజన భవన ఆవరణలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం ఏర్పాటుచేసిన చెంచులక్ష్మి, కొమరం భీమ్ ల చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. గిరిజనుల జెండాను ఆవిష్కరించారు. గిరిజన, చెంచు విద్యార్థిని, విద్యార్థులు గిరిజన ఆదివాసి సాంప్రదాయాలతో చేసిన నృత్యాలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల్లో పని చేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన గిరిజన, చెంచు ఉపాధ్యాయ, ఉద్యోగస్తులను శాలువా, మెమెంటోలతో కలెక్టర్, ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు. అనంతరం గిరిజన భవనంలో జరిగిన వేడుకల్లో కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ.. ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపినారు. 2004 నుండి ఆదివాసి దినోత్సవం జరుపుకోవాలని జరుగుతుందన్నారు. ఆదివాసుల హక్కుల కోసం కొమరం భీమ్ లాంటి వారు చాలామంది యోధులు గతంలో పోరాడినారని తమ యొక్క హక్కులను సాధించుకునేందుకు వారు అనేక పోరాటంలో పాల్గొన్నరు ఆదివాసీల హక్కుల గురించి చర్చించుకోవడానికి ఈ ఆదివాసి దినోత్సవం జరుపుకుంటున్నామని కలెక్టర్ తెలిపినారు. ముఖ్యంగా ఆదివాసి గిరిజనులు అందరూ చదువు మీద ప్రత్యేక శ్రద్ధని చూపించాలని తెలిపినారు. మంచిగా చదువుకుంటే భవిష్యత్తు తరాలకు మనం మార్గదర్శకంగా నిలబడతామని సూచించారు. ఈ పోటీ ప్రపంచంలో చదువు యొక్క ప్రాముఖ్యత తెలుసుకొని ముందుకు సాగాలని అత్యున్నతమైన గౌరవమైన పోస్టులలో ఆదివాసి బిడ్డలు నిలవాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించినారు. మీకు ఏ ఇబ్బందులు ఉన్నా జిల్లా కలెక్టరేట్ యంత్రాంగం మీకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు.. ఆధార్ కార్డు, రేషన్ కార్డులు అందరికీ వచ్చే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని వివరించారు. చెంచులు కొంతమంది తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొనిరాగా తాను ప్రభుత్వంతో మాట్లాడి అన్ని త్వరితగతిన పూర్తయ్యే విధంగా చూస్తానని తెలిపాడు. చదువు ఒక్కటే భవిష్యత్తుకు మార్గం నిర్దేశం అన్నారు. గిరిజనులు, చెంచులు అభివృద్ధి పథంలో ముందుకు దూసుకు వెళ్లాలంటే విద్య అన్నిటికీ ప్రధాన మూలం అని సూచించడం జరిగింది.

స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. ప్రతి గిరిజన,చెంచుగూడానికి రోడ్డు నిర్మించి, విద్య వైద్యం మెరుగైన వసతుల కల్పించే దిశగా ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు. ఆదివాసీల అభ్యున్నతికై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో మూడు కార్పొరేషన్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశాడు. ప్రపంచ సంస్కృతి, సమిష్టి జీవన విధానానికి ప్రాథమిక సాక్ష్యం ఆదివాసీలని,పరస్పర సహకారం, నిష్కల్మష జీవితాలకు నిలువుటద్దం చెంచు పుత్రులు అని కొనియాడారు. సహజ వాతావరణంలో స్వచ్ఛమైన జీవన విధానంలో జీవనం సాగిస్తున్న చెంచు పుత్రుల సమగ్ర అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ పేర్కొన్నారు. చెంచు సంఘాలు సమిష్టిగా ఉంటూ సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. వచ్చే ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాటికి ఆదివాసి భవనానికి కాంపౌండ్ వాల్ కిచెన్ షెడ్ ను ఏర్పాటు చేస్తామని చెంచులకు హామీ ఇచ్చారు. చెంచుపెంటల్లో ఎవరికి ఏ సమస్య ఉన్నా ఓ ప్రజాప్రతినిధిగా.... మీ ప్రాంత బిడ్డ డాక్టర్ గా... నాకు చెప్పుకున్నట్లయితే సమస్యను పరిష్కరించే దిశగా ముందుంటానని గుర్తు చేశారు. అచ్చంపేట వంద పడకల దావకఖానలో వివిధ ఆపరేషన్ లతో బాధపడుతున్న వారికి ముందుగా చెంచులకే మొదటి ప్రాధాన్యత ఇచ్చి 72 మంది చెంచు మహిళలకు ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. 2006లో అప్పాపూర్ చెంచుపేటకు పిఎస్ సెంటర్లు తీసుకురావడం జరిగిందన్నారు. ప్రభుత్వ హాయంలోనే చెంచుపేట లను అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడం జరిగిందన్నారు. మాచారం గ్రామంలో 46 ఎకరాల పోడు భూములకు సాగు చేసుకునేందుకు ప్రభుత్వ నుండి సానుకూల ఉత్తర్వులు ఇప్పించిన ఘనత మన ప్రభుత్వానీదే అన్నారు. చెట్టుకు భూమికి చెంచులకు అవినాభావ సంబంధం ఉందన్నారు. వచ్చే సంవత్సరం నాటికి ఆదివాసి ప్రపంచ దినోత్సవం తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మన మన్ననూరు గ్రామంలో జరిగే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా తెలిపాడు. మన్ననూర్ బస్టాండ్ ఆవరణలో ఆదివాసి భవన్ ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నమన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం నారా చంద్రబాబు నాయుడుకి గత వారం రోజుల క్రితం మద్దిమడుగు ఆలయంలో ఔట్సోర్సింగ్ ద్వారా ఉద్యోగాలు చెంచులకు కల్పించే విధంగా చూడాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫిరంగి, అచ్చంపేట ఆర్డీఓ మాధవి, జిల్లా చెంచు సేవా సంఘం అధ్యక్షుడు నాగయ్య, గిరిజన నాయకులు దాసరి శ్రీనివాసులు, నిమ్మల శ్రీనివాసులు, రాజేంద్రప్రసాద్, పెద్దిరాజు, కనిమోని శంకరయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ తారా సింగ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, తాహసిల్దార్, వందలాది ఆదివాసిలు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.








### యూత్ కాంగ్రెస్‌కు అగ్ర నాయకుల

# బలమెంత?

(మొదటి పేజీ తరువాయి..)

పాల్గొని అభ్యర్థులు 18 నుంచి 35 ఏళ్ల వయసు కలిగి ఉండాలనే నిబంధన విధించారు. గతంలో మాదిరిగా మూస పద్ధతిలో నాయకత్వ బాధ్యతలు అప్పగించకుండా సమర్థులకే అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనలకు అనుగుణంగా ఆన్ లైన్ ఓటింగ్ జరగనుంది. ఈ మేరకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి తన అనుచరుడిగా భావిస్తున్న దివాకర్ యాదవ్ ను, ఎమ్మెల్యే మేఘారెడ్డి పెద్దమందడి మండల కేంద్రానికి చెందిన ఆదిత్య ను, ప్రస్తుత యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి పాండు సాగర్ లను తెరచాటుగా బలపరచగా అమోఘం హోటల్ నిర్వాహకుడు శివ స్వతంత్ర ధీమాతో బరిలో నిలిచాడు. అగ్ర నాయకుల అండదండలతో ముగ్గురి నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతోనే బరిలో నిలిచిన అభ్యర్థులను ఎవరికి వారు గెలిపించుకునేందుకు పావులు కదుపుతున్నారు. దీనికి తోడు స్వతంత్రంగా బరిలో ఉన్న అభ్యర్థి కూడా బలం నింపుకునే పనిలో ఉన్నారు. మొన్నటి వరకు ఎమ్మెల్యే మేఘారెడ్డి, సాట్స్ చైర్మన్ శివసేనారెడ్డి ఇద్దరు ఒకటే అనుకుంటున్న తరుణంలో ఇరువురి తరపున యూత్ కాంగ్రెస్ పోటీలో అభ్యర్థులు నిలవడం ఆసక్తి కలిగిస్తోంది. నేటి నుంచి ఎన్నికలు పూర్తయ్యాక యూత్ కాంగ్రెస్ జిల్లా సారధి ఏ నాయకుడి అనుచరుడో, ఏ నాయకుడి బలమెటంతో యువజన జోష్ లో తేలనుంది.



## బదిలీపై వచ్చిన మహబూబాబాద్ సహాయక కార్మిక శాఖ కమిషనర్ సన్మానం

మహబూబాబాద్, (నేటి ఫోకస్ న్యూస్)-ఆగస్టు 9:

రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీలలో భాగంగా బదిలీపై వచ్చిన మహబూబాబాద్ సహాయక కార్మిక శాఖ కమిషనర్ నారాయణ స్వామి మర్యాద పూర్వకంగా కలిసి మహబూబాబాద్ జిల్లా బిల్డింగ్ ఆధర్ కన్స్ట్రక్షన్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు శివరాత్రి ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్మరాజుల వెంకన్న శాలువతో సన్మానించడం జరిగింది...ఈ సందర్భంగా ఉప్పలయ్య మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీ సర్వ సాధారణం అని ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించి కార్మిక శాఖను మంచి పేరు తీసుకురావాలని సూచించారు... కాలానుగుణంగా ఎన్నో మార్పులు సమాజంలో వస్తున్నాయని సమయ సందర్భాన్ని బట్టి విధులు నిర్వర్తించాలని విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

# హెచ్.ఏ.ఎల్ పార్కులో మొక్కలు నాటిన అధికారులు రాజకీయ నాయకులు

**ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 09:**

స్వచ్ఛధనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలో దోమల నివారణ కార్యక్రమాన్ని కూకట్ పల్లి జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు కూకట్ పల్లె సర్కిల్ అధికారి మోహన్ రెడ్డి సూచనలతో ఎంటోమోలాజీ సూపర్వైజర్ స్వామి ఆధ్వర్యంలో హస్మత్ పేట లోని గవర్నమెంట్ హై స్కూల్ ఉపాధ్యాయులతో, విద్యార్థినీ విద్యార్థులతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం హెచ్ఏఎల్ పార్క్ లోని స్వచ్ఛదనం పచ్చదనం ప్రోగ్రాంలో మొక్కల పంపిణీ కార్యక్రమని కాలనీవాసులతో సమావేశమై, దోమలు, నీరు నిల్వ లేకుండా లార్వా దశలోని నిర్మూలించే విధంగా అవగాహన కార్యక్రమాన్ని పాఠశాల విద్యార్థిని, విద్యార్థులతో ప్లకార్డులతో ఫ్లెక్సీలతో అవగాహన చేయించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ముద్దం నరసింహ యాదవ్



మాట్లాడుతూ... జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమాన్ని అధికారులు రాజకీయ నాయకులు అందరు పాల్గొని విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సూపరిండెంట్ సుదర్శన్, కమ్యూనిటీ ఆర్గనైజర్ మైపాల్ రెడ్డి, జవాన్లు బుజ్జి, శంకర్, ఎస్ఆర్పి చైతన్య, సూపర్వైజర్లు మల్లేష్, శ్రీనివాస్ గౌడ్, యు.బి.డి అధికారి గణేష్, రాంకీ సూపర్వైజర్ అరుణ, ఆర్పీలు సురేఖ, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చందు యాదవ్, 119వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుర్ర యాదగిరి, శ్రీనివాస్ రెడ్డి, అంజయ్య నగర్ కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ , ఆర్.ఆర్ నగర్ కాలనీ అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, హెచ్ఐఎల్ కాలనీ అధ్యక్షులు రాంబాబు, కనకదాస్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## వింత ఘటన.. పొద్దాడుకు ముంజ కాయలు

**దేవరుప్పుల ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 09**

పొద్దాడుకు ముంజ కాయలు కాసిన వింత ఘటన.. దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలో చోటు చేసుకుంది. స్థానిక రైతు పెండేల దశరథ వివరాల ప్రకారం.. తన వ్యవసాయ పొలం వద్ద ఉన్న ఓ తాటిచెట్టుకి ఒకవైపు మగ గెలలు, మరో వైపు ముంజ కాయలు రావటంతో ఆశ్చర్యానికి గురయ్యారు. ఇలా ఎప్పుడూ, ఎక్కడ జరగలేదు చూడలేదు అని తెలిపారు. కాగా ఆ చెట్టు మొదటిసారి గెలలు వేసిందన్నారు. ఈ వింత ఘటనను పలువురు ఆశ్చర్యంగా చూస్తున్నారు.

## మెరిసిన పేదింటి ఆణిముత్యం

**మాడుగులపల్లి (నేటి ఫోకస్ న్యూస్)ఆగష్టు 09**



మాడుగులపల్లి మండలం మర్రిగూడెం గ్రామం చెందిన మండల దుర్గయ్య వెంకటమ్మలకు ఇద్దరు కుమారులు మొదటి కుమారుడు మండల శివ సెంట్రల్ గవర్నమెంట్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్మెంట్ జూనియర్ ఇంజనీరింగ్ గా పని చేస్తూ తెలంగాణ నీటి పారుదల శాఖ ఏఈ గా అర్హత సాధించారు. వీరి యొక్క తల్లిదండ్రులు వ్యవసాయం చేస్తూ ఇద్దరి కుమారులను చదివిస్తూ జీవనం కొనసాగిస్తుండేవారు. మండల శివ ను ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు మాడుగుపల్లి మండల కేంద్రంలో గల నవోదయ స్కూల్లో చదువుకున్నారు. ఇంటర్మీడియట్ గౌతమీ జూనియర్ కళాశాల నల్గొండలో పూర్తిచేసుకుని బీటెక్ ఉస్మానియా యూనివర్సిటీ క్యాంపస్ లో పూర్తి చేశారు. రెండవ కుమార్ ఓంకార్ ప్రస్తుతం డిగ్రీ చదువుతున్నారు. తన పెద్ద కుమారుడు రెండువ ఉద్యోగానికి గాను అర్హత సాధించిన సందర్భంగా తల్లిదండ్రులు మరియు గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తపరుస్తున్నారు.

## పాఠశాల అభివృద్ధికి ఎన్ ఆర్ ఐ ఆర్థిక సహాయం



**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 9:**

నాగర్ కర్నూల్ మండల పరిధిలోని తోడుకుర్తి గ్రామ ప్రాథమిక పాఠశాల అభివృద్ధికై శుక్రవారం ఎన్ ఆర్ ఐ చిగుళ్లపల్లి వెంకటేశ్వర్లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. తన సొంత గ్రామమైన తూడుకుర్తి పాఠశాలను అభివృద్ధి చేయాలన్న కోరిక సంకల్పంతో విద్యార్థులకు, స్కూలుకు అవసరమైన ఆహుజా స్పీకర్, డ్రమ్స్, విద్యార్థులకు టై, బెల్ట్, ఐ డి కార్డులను బహుకరించారు. బహూకరించిన వారిలో ఎన్.ఆర్.ఐ వెంకటేశ్వరరావు తో పాటు ఆయన మాతృమూర్తి కమలమ్మ బంధువులు శివకుమార్, కుమార్ కలిసి రూ. 30000/ వేల విలువగల వస్తువులను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధి చెందాలంటే గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరు చదువుకోవాలని, ప్రభుత్వ బడిలోనే పిల్లలను చదివించాలని, ప్రభుత్వ పాఠశాలలో ఉచిత పుస్తకాలు, ఉచిత దుస్తులు, నాణ్యమైన మధ్యాహ్న భోజనం, నైపుణ్యం గల ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు. ప్రభుత్వ బడిలోనే పిల్లలను చదివించాలన్నారు. పాఠశాలకు ఆర్థిక సాయం అందించిన ఎన్ఆర్ఐ వెంకటేశ్వర్లు ఆయన కుటుంబ సభ్యులకు తోడుకుర్తి ప్రాథమిక పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గంజాయి విక్రయిస్తున్న 5 మంది ముఠా సభ్యుల అరెస్ట్

**నల్గొండ ఫోకస్ న్యూస్ ప్రత్యేక ప్రతినిధి ఆగస్టు 09**




ఆపరేషన్ పరివర్తన్ లో భాగంగా మత్తు పదార్థాల విక్రయాల పై నల్లగొండ పోలీస్ శాఖ దృష్టి ఆటోలో తిరుగుతూ ఆవులు తరలిస్తున్న వాహనాలను అడ్డగించి వారి వద్ద నుంచి డబ్బులు సెల్ ఫోను అపహరించి వసూళ్లకు పాల్పడుతున్న ముఠా.వీరి వద్ద నుండి దాదాపు 90 వేల వెలువగల 3.5 కేజీల గంజాయి నాలుగు సెల్ ఫోన్లు ఒక ఆటో స్వాధీనం.నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ఆపరేషన్ పరివర్తన్ లో భాగంగా గంజాయి ముఠా సభ్యులకు చెక్.చాకచక్యంగా కేసును చేదించిన టూ టౌన్ సీఐ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వన్ టౌన్ ఎస్ఐ శంకర్, వన్టౌన్ సిబ్బంది షకీల్, శ్రీకాంత్ లను అభినందించిన జిల్లా ఎస్పీ శరచంద్ర పవర్..

## ఘనంగా స్వచ్ఛదనం... పచ్చదనం

### - మొక్కలను నాటుతున్న చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు

**ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 9:**




అచ్చంపేట పట్టణం 5వ. వార్డులో శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం మున్సిపాలిటీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని వైస్ ప్రిన్సిపాల్ మంతటి. క్రాంతి కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, కమీషనర్ శ్యాంసుందర్ హాజరై పాఠశాల ఆవరణలో మొక్కలను నాటారు. చైర్మన్ గార్లపాటి శ్రీనువాసులు ఈ సందర్భంగా మాట్లాడుతూ.... మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. వర్షా కాలంలో మన ఇంటి చుట్టూ మురికి నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని సూచించడం జరిగింది. ప్రతి ఒక్కరు సమాజంలో ఒక బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, ప్లాస్టిక్ వాడకం, వ్యక్తిగత పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వ్యాస రచన పోటీలలో ప్రథమ బహుమతి ఫైజా 6వ. తరగతి, ద్వితీయ బహుమతి భాగ్యలక్ష్మి 6వ. తరగతి, తృతీయ బహుమతి సింధు 6వ. తరగతి బహుమతులు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం కోట భాస్కర్, ఇందిరమ్మ, లావణ్య, గౌసియ, ఉదయ కుమారి, స్వప్న, సరిత, మాధవి, ప్రణీత మున్సిపల్ సిబ్బంది సాజీద్, ప్రేమ్, పార్వతి అంగన్వాడీ టీచర్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# పాలెం గ్రామంలో స్వచ్ఛదనం... పచ్చదనం

**- చుట్టుముట్టు పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి...**

**- గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి భాష నాయక్..**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, ఆగస్టు 9:




నాగర్ కర్నూలు జిల్లా బిజినపల్లి మండలం పాలెం గ్రామంలలో స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమము గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి భాషా నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా గ్రామములోని మురికి కాలువలు, రోడ్ల, చుట్టుపక్కల పెరిగిన పిచ్చి మొక్కలను తొలగించడం జరిగింది. వైద్య ఆరోగ్యశాఖ తరపున వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ఎం పి హెచ్ సి ఓ బాదం రాజేశ్వర్, హెల్త్ అసిస్టెంట్ గోవర్ధన్ ప్రజలకు ఆరోగ్య సూత్రాల గురించి సంపూర్ణంగా వివరించారు. వర్షాకాలంలో వచ్చే చికెన్ గున్యా, డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, పసిరికలు, అతిసారా వ్యాధులు ముఖ్యంగా వస్తాయన్నారు. వ్యాధులు రాకుండా భోజనానికి ముందు మలవిసర్జన అనంతరం ప్రతి ఒక్కరు చేతులు శుభ్రంగా సబ్బుతో కడుకోవాలని సూచించారు.ప్రతి శుక్రవారం డ్రైడే అనగా పొడి దినంగా పాటించాలని సూచించడం జరిగింది. ఇండ్లలో ఉండే టైర్లు, కొబ్బరి బొండాలను డిస్పోజబుల్ వాడి పడేసిన గ్లాసులు, బీరు బాటిల్స్, కల్లు సీసాలు లేకుండా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధుల పట్ల ఆరోగ్య సూత్రాల గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఏఎన్ఎం గజవర్ధనమ్మ, మల్లిక, ఆశా వర్కర్, షమీం, పార్వతి, గ్రామపంచాయతీ ఈవో సందీప్, జూనియర్ అసిస్టెంట్ తీగల సువర్ణ వెంకటేష్, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ఈనెల 5వ. తేదీ నుండి నేటి వరకు కొనసాగుతున్నట్లు ప్రజలకు తెలియజేశారు.



## బోజనషాల ను ప్రారంభించిన సురేష్ నాయక్

కొడకండ్ల ఫోకస్ న్యూస్ ఆగస్టు 09

కేంద్రం లో ఓ భోజనషాల ను కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దారవత్ సురేష్ నాయక్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు ఏడునుతుల గ్రామానికి చెందినరామిండ్ల ప్రసాద్ అనే వ్యక్తి మెస్, బిర్యానీ. ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను ఏర్పాటు చేసుకోగ సురేష్ నాయక్ తోపాటు స్థానిక ఎస్సై బండి శ్రవణ్ కుమార్ హాజరై ప్రారంభం చేసారు ఈ సందర్బంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ ఒకప్పుడు హైదరాబాద్ లాంటి మహానగరాలకే పరిమితమైనా బిర్యానీ స్విగ్గి జొమాటో లాంటి ఏజెన్సీలు మారుమూల గ్రామాలకు సైతం విస్తరిస్తున్నాయని బిర్యానీ పాయింట్ యజమానులు నాణ్యమైన చికెను ఉపయోగించాలని సలహా ఇచ్చారు పరిశుభ్రత పాటించాలన్నారు రాత్రి మిగిలిన ఆహారాన్ని సమయం మించకముందే శరణాలయాలు ఆస్పత్రుల బాధిత కుటుంబలకు ఉచితంగా అందజేయడం మంచిదన్నారు ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు మండల సీనియర్ నాయకులు సునీల్ రెడ్డి గారు రవీందర్ గారు దేశగాని నాగరాజు అబ్దుల్లా గారు వీర్య నాయక్ యాకోబు నాయక్ యాదవ్ సుమన్ నాయక్ శివకుమార్ అనిల్ రెడ్డి బిక్షపతి ప్రవీణ్ మురళి భూఖ్య శ్రీనివాస్ నాయక్ జాటోత్ రాములు తదితరులు పాల్గొన్నారు




## గిరిజన వాటర్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులను అభినందించిన మంత్రులు

**11 మంది విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందించిన మంత్రులు సీతక్క, గడ్డం ప్రసాద్**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 09:

కంటోన్మెంట్ నియోజకవర్గ బోయిన్ పల్లి గిరిజన వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో చదువుతున్న 11 మంది విద్యార్థులకు, మంత్రి సీతక్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు లు, విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్ బహుకరించడం జరిగిందని, గిరిజన వాటర్ స్పోర్ట్స్ అకాడమీ ప్రిన్సిపాల్ నీలిమ తెలిపారు. శుక్రవారం ఆదివాసి భవన్ లో నిర్వహించిన ప్రపంచ ఆదివాసి దినోత్సవ సందర్భంగా, బోయిన్ పల్లి గిరిజన వాటర్ స్పోర్ట్స్ అకాడమీలో చదువుతూ శిక్షణ పొంది నేషనల్ ఛాంపియన్షిప్ లో పాల్గొన్న 11 మంది విద్యార్థులను, మంత్రి సీతక్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ రావు లు అభినందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ సెక్రెటరీ ఎ. సంతోష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# "నాగు"లకు "నాగి"నేని సరిత పాలాభిషేకం



**ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నాగినేని సరిత**

ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఆగస్ట్ 09:

కంటోన్మెంట్ నియోజకవర్గంలోని ఏడవ వార్డులోని నాగ మందిర్, నాగదేవత ఆలయంలో, నాగుల పంచమి సందర్భంగా, వివిధ ఆలయాలలో ప్రత్యేక పూజలు చేసిన, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు నాగినేని సరిత. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... శ్రావణమాస నాగుల పంచమి వేడుకల సందర్భంగా నాగమ్మ తల్లికి పాలాభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు చేశామని తెలిపారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు నాగినేని సరితను శాలువాతో ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు డిక్షనరీస్, స్టడీ మెటీరియల్స్ పంపిణీ

పెద్దవంగర, ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు ఆగస్టు 09



చిన్నవంగర గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం గూడెల్లి ప్రేమలత (విజిలెన్స్ కానిస్టేబుల్ %యూ=జ% తొర్రూరు డిపో) పుట్టిన రోజు సందర్భంగా 10వ తరగతి విద్యార్థులకు డిక్షనరీస్, స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దవంగర తహశీల్దార్ మహేందర్ హాజరై డిస్ట్రిబ్యూషన్ చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ వాలంటరీ ఆర్గనైజేషన్ ఫౌండర్ సిరికొండ విక్రమ్ కుమార్, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రవంతీ, సంస్థ ప్రతినిధులు కాసోజు రాజేష్, దరావత్ చరణ్, బానోత్ సాగర్, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రావణ మాస నాగుల పంచమి వేడుకలు

ఫోకస్ న్యూస్, ఓల్డ్ బోయిన్ పల్లి కంటోన్మెంట్ ఆగస్ట్ 09:



ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ పరిధిలోని మల్లికార్జున కాలనీలో కొలువై ఉన్న శ్రీదేవి పోచమ్మ నాగదేవత మాత సహిత ఆలయంలో శ్రావణ మాస నాగుల పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నాగపంచమిని పురస్కరించుకొని డివిజన్ పరిధిలోని వివిధ కాలనీలు బస్తీల నుంచి మహిళలు పెద్ద ఎత్తున హాజరై పుట్టలో పాలను పోశారు. అనంతరం నాగమ్మ తల్లికి పంచామృత అభిషేకాలతో పాటు పలు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్నదాన కార్యక్రమంలో పరిసర కాలనీలో బస్తీల్లోని మహిళలు భక్తులు పెద్ద ఎత్తున హాజరై అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నరేందర్ గౌడ్, గణపురం సత్యనారాయణ, ఆర్మీ నరసింహా యాదవ్, గణేష్ చారి, రఘువీర్ సింగ్, శీలం కృష్ణ, సాయిబాబా గౌడ్, మహేందర్ యాదవ్, గోపాల్ యాదవ్, యోగానంద, మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నీరజ్ చోప్రా రాబోయే తరాలకు ఎంతో స్ఫూర్తి

**- మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారగొండ వెంకటేష్, ఆగస్టు 9:

పారిస్ వేదికగా జరుగుతున్న 33వ. ఒలంపిక్స్ లో భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రా జావెలిన్ త్రో విభాగంలో 89.45 మీటర్ల దూరం బల్లాన్ని విసిరి విజేతగా నిలిచి కాంస్య పథకం సాధించడం యావత్తు దేశానికి గర్వకారణమని నాగర్ కర్నూల్ జిల్లా మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి ఎడ్మ శ్రీను యాదవ్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.... (టోక్యో)2020,(ప్యారిస్)2024 సం" వరుసగా రెండు ఒలంపిక్స్ లో బంగారు, కాంస్య పథకాలు సాధించిన నీరజ్ చోప్రా భవిష్యత్ భారత అథ్లెట్లకు ప్రేరణగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. ఒలంపిక్ విజేత చోప్రాను ఆదర్శంగా తీసుకొని దేశ క్రీడాకారులు భవిష్యత్తులో మరిన్ని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.



# మానవ మనుగడకు చెట్లే ప్రధానం

- చెట్లను పెంచి ప్రకృతిని కాపాడుకుందాం..
- స్వచ్ఛధనం-పచ్చదనం ముగింపు కార్యక్రమంలో కలెక్టర్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ



ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్)-చారకొండ వెంకటేష్, ఆగస్టు 9:

మానవ మనుగడకు చెట్లే ప్రధాన కారణమని, చెట్లను పెంచుకొని వాటిని సంరక్షించుకునే బాధ్యత మన పైన ఉందని జిల్లా కలెక్టర్ బాధావత్ సంతోష్ అన్నారు. అచ్చంపేట పట్టణంలో శుక్రవారం స్వచ్ఛదనం - పచ్చదనంలో భాగంగా వనమహోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే వంశీకృష్ణ హాజరయ్యారు. కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జీవకోటి మనుగాడకు చెట్టే ఆధారమన్నారు. చెట్టు లేకపోతే ఏ జీవి బ్రతకడానికి అవకాశం లేదన్నారు. జిల్లాలో 40లక్షల మొక్కలు నాటేలా లక్ష్యంగా పెట్టుకున్నామని అందులో లక్ష్యాన్ని అనుగుణంగా మొక్కలు నాటారని మిగిలిన మొక్కలు నాటే కార్యక్రమం కూడా కొనసాగుతుందన్నారు. స్వచ్ఛదనం-పచ్చదనం ముగింపులో భాగంగా రేవిన్యూ ప్లాంటేషన్ లో భాగంగా రోడ్డుకు ఇరువైపులా, ఇరిగేషన్ స్థలాలలో, చెరువులు, నదులలో, అటవీ భూములలో మొక్కలు నాటడానికి అనువైన స్థలాలు గుర్తించి మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగిస్తున్నామన్నారు. చెట్లను నాటడమే కాకుండా, వాటిని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ కూడా తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసం చెట్లనునాటి వాటిని పరిరక్షిస్తే ప్రకృతిని పరిరక్షించినట్లుగా ఆయన పేర్కొన్నారు. పారిశుధ్య నిర్వహణ పచ్చధనం పెంపు లక్ష్యాలతో ప్రభుత్వం ఆగస్టు 5 నుంచి 9 వరకు స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని అమలు చేస్తుందని అన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పచ్చదనం పెంచేలా స్వచ్ఛదనం... పచ్చదనం కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ మాధవి, మున్సిపల్ కమిషనర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# గిరిజనాభివృద్ధికి కాంగ్రెస్ సహకారం

- ప్రపంచ ఆదివాసి దినోత్సవంలో మంత్రి సీతక్క

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్ బ్యూరో)-ఆగస్టు 9:

గిరిజన సంక్షేమం, అభివృద్ధికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సహకారం అందించనుందని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్క తెలిపారు. శుక్రవారం బంజారాహిల్స్ లోని ఆదివాసి భవన్ లో తెలంగాణ గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో పాటు మంత్రి సీతక్క, పలువురు గిరిజనే నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా గిరిజనులు తమ సాంప్రదాయ కళారూపాలను ప్రదర్శించారు. అనంత రం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత యూపీయే హయంలో సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో అటవీ హక్కుల చట్టం ద్వారా ఆదివాసీలకు భూమి మీద హక్కు కల్పించారని. ఆ చట్టం వచ్చాక గిరిజనులుకు భూమిపై హక్కు వచ్చిందన్నారు. కానీ 2023 లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త జీవో చట్టం ప్రకారం గ్రామాల్లో మైనింగ్ చేసేందుకు గ్రామ పంచాయతీల అనుమతి లేకుండా నేరుగా ఢిల్లీలో అనుమతులు ఉంటే చాలు అనే నిబంధన తీసుకువచ్చారని విమర్శించారు. ఈ చట్టం ఆసరాతో అటవీ ప్రాంతాల్లో మైనింగ్‌కు అనుమతిస్తుండటంతో ఆదివాసీ, గిరిజనుల మనుగడకు ప్రమాదం మొదలైందన్నారు.

అడవుల్లో మైనింగ్‌కు అనుమతిస్తున్న ప్రభుత్వాలు అదే అటవీ ప్రాంతంలో రోడ్లు వేసేందుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. అడవుల్ని గిరిజన ప్రజలే నాశనం చేస్తున్నారని జరుగుతున్న ప్రచారాన్ని ఆమె ఖండించారు. నిజానికి అడవులు సురక్షింతంగా ఉన్నాయంటే అందులో ఆదివాసి బిడ్డలదే కీలక పాత్ర అన్నారు. సహజవనరులను కొల్లగొడుతున్నకార్పోరేట్ సంస్థలతోనే అడవులకు ముప్పుందన్నారు. గడిచిన 10 ఏండ్లలో గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలు రాలేదన్నారు. గిరిజనులున హక్కుల్ని పోరాడి సాధించుకోవాలన్నారు. జీవో నంబర్ 3 తీసేయడంతో ఉద్యోగాలు లేవన్నారు. చెంచు జాతి అంతరించిపోతున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎస్సీ, ఎస్టీ డెవలప్ మెంట్ ఫండ్ అని తీసుకువచ్చి రూ.73 వేల కోట్లు కేటాయించగా, ఈ పదేళ్లలో రూ.28 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారన్నారు. ప్రకటనలు బారెడుగా, ఖర్చు చారెడు ఉందని విమర్శించారు. గిరిజనులకు స్థిరమైన వ్యవసాయం, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, నీటి వనరులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. గిరిజనుల ఆర్థిక స్థితిగతుల అభివృద్ధికి పాలనాయంత్రంగం చర్యలు తీసుకోవాలన్నారు.

# టీచర్స్ సమస్యల పరిష్కారానికి ఎస్టీయూ అలుపెరగని పోరాటాలు

- పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలి
- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు కొరవి సుధాకరా చారి

తొర్రూరు(నేటి ఫోకస్ న్యూస్)ఆగస్టు 09

ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి ఎస్టీయూటీఎస్ అలుపెరుగని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరా చారి అన్నారు. శుక్రవారం తొర్రూరు పట్టణ కేంద్రం లోని స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల బదిలీలు, ప్రమోషన్లు పొందిన ఉపా ధ్యాయులను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సుధాకరాచారి మాట్లాడుతూ ఉద్యోగులకు 317 జీవో తో తలెత్తిన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. సిపిఎస్‌లో రద్దు చేసి ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయా లని కోరారు. ఉపాధ్యాయులకు రావలసిన పెండింగ్ బకాయిలు, డిఏలు ప్రభుత్వం నేటికీ విడుదల చేయకపోవడం బాధాకరం అన్నారు. 2022 జూలై నుంచి రావలసిన నాలుగు విడతల 14.56 శాతం డిఏలను ప్రభుత్వం మంజూరు చేయాల్సి ఉందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల వేతన, ఇతర సప్లమెంటరీ బిల్లులు ఈ - కుబేరిలో చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్నాయని, ఉద్యోగుల జిపిఎఫ్ బిల్లులు సైతం పెండింగ్ లో పెట్టడం వల్ల ఉపాధ్యాయులకు సకాలంలో డబ్బులు అందక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఎస్టియు దశలవారీగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఇటీవల ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రభుత్వం స్కావెంజర్లను నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రప్రకాష్, డి. చంద్రమౌళి, శ్రీనివాస్, రమేష్, గుంటుక శ్రీనువాస్, హరికృష్ణ చారి, ఎస్టియు ప్రతినిధులు పాల్గొన్నారు.

